# ఊత

## ఇచ్ఛాపురపు రామచంద్రం




రైలు ఆగింది.

ఇంకా తెల్లవారలేదు. సూర్యోదయానికి చాలా వ్యవధే ఉంది. స్టేషనులో రిక్షాలు కొన్ని వున్నాయి కానీ రిక్షావాలాలు మాత్రం మెలకువగా లేరు. వాళ్లకి నిద్రా భంగం కలగజేయడమెందుకనీ. యిల్లు దగ్గరే కదా అనీ. చిన్న సూట్‌కేస్ తప్ప మోయలేని లగేజి లేదుకదానీ - కాళ్లకి పని చెప్పాను.

రైలు నిద్ర అంతంత మాత్రమే. కళ్లు మండుతూ మసకలుగా ఉన్నాయి. ఐతే రోడ్డు మీద నడుస్తూంటే మాత్రం మహబాగుంది. పల్చని

## కుచ్చికుచ్చి డైరెక్టరు



అశోక్ కుమార్ అనగానే అక్కినేని తరహా నటన, నారదుడు పాత్ర...తెనాలి రామలింగడు పాత్ర కళ్ళ ముందర మెరుస్తాయి. బుల్లితెర మీద పెద్ద హీరోగా చెలామణి అవుతున్న అశోక్ కుమార్‌కి సడన్‌గా దర్శకత్వం మీదకు దృష్టి మళ్ళింది. సానా యాదిరెడ్డి తను డైరెక్టర్‌గా వుంటూ ఇతగాడ్ని డైరెక్టర్‌గా ప్రమోట్ చేశాడు. అయితే ఈ సినిమా టైటిల్ వినగానే "కుచ్చి కుచ్చి కూనమ్మ" ఇదేదో పిల్లల చిత్రం అనుకునే ప్రమాదం వుంది. ప్రేమ ప్రవాహంలో కొట్టుకు పోతున్న యువతరం ఈ కుచ్చి కుచ్చి డైరెక్టర్‌ని ఎలా రిసీవ్ చేసుకుంటుందో ఎదురు చూడాల్సిందే!

జలతారు తెరలలా మంచు పడుతూ....చల్లగా ఉంది. కొంచెం గాలి కూడా వీస్తోంది. రోడ్డు మీద వాకర్స్ ఎదురవుతున్నారు. కుక్కల నుంచి రక్షణకు కాబోలు చేతిలో ఓ మోస్తరు కర్ర.... మగవాళ్లయితే షార్ట్స్.... స్త్రీ పురుష భేదం లేకుండా తలకి మంచు టోపీలు. వాళ్లని ఆవేశంలో.... నా కళ్లు పోల్చుకో లేక పోతున్నాయి. ఆపైన మంచు తెరలు.

ఎక్కడి నుంచో శ్రావ్యంగా సుప్రభాతం. ఇంకా వాహనాల రద్దీ ప్రారంభం కాలేదేమో... గోలా, వాతావరణ కాలుష్యమూ లేకుండా ప్రశాంతంగా హాయిగా ఉంది నడుస్తుంటే. అండర్ బ్రిడ్జ్... రామచంద్రా టాకీస్.... రాముా కాఫీ కొట్టు.... ఒక్కొక్కటి చూస్తూ..... దాటుకుంటూ నడుస్తున్నాను.

పద్దెనిమిది నెలలకిందట వరకూ నేనిక్కడే ఉండేవాడిని. ఇది నా స్వంత ఊరూ, ఉద్యోగం ఊరూ కూడా. ఉద్యోగంలో ముక్కు సూటిగా పోగా... ముక్కు బద్దలయినా బాగుండేది కాని.... శిక్షగా ఓ శంకరగిరి మాన్యానికి బదిలీ అయింది. ఇక్కడికి కాస్త ముందుగానో ఆలస్యంగానో మళ్లీ వొచ్చేస్తానని తెలుసుకనుక సంసారాన్ని తరలించలేదు. వెళ్లిన ఆరు నెలల కొక్కసారి వచ్చి యింటినీ యిల్లాలినీ చూసుకున్నాను. మళ్లీ రావడానికి శలవు కుదరలేదు. ఇప్పటికి - వెనక్కి బదిలీ సాధించుకున్నాను.

తొందరగా మెలకు వొచ్చేసి - శ్రీమతి లేవక పోడమో, రాత్రి పాలు ఉంచకపోడమో జరిగితే రాముా కాఫీ కొట్టుకు ఒచ్చేవాడిని. ఎంత మంచి కాఫీ యిస్తాడని! అది జ్ఞాపకం వచ్చి - ముఖం కడుక్కుని ఉండకపోయినా అక్కడొక కాఫీ తాగాను. పలకరింపులయ్యాయి. మళ్లీ కదిలాను. ఆ కాఫీతో నేను ఊరిలో పడుతున్నాను. జార్జి క్లబ్.... దాని ఎదురుగా రోడ్డు మలుపు తిరిగితే మా వీధే. వీధి చివర - కాలవ ఒడ్డు. అక్కడే మా అపార్ట్‌మెంట్... వైష్ణవీ అపార్ట్‌మెంట్.

మలుపు తిరగబోతూంటే....


మనసుని మహా ఆనంద పరిచే - మనోహర దృశ్యం.... నేనెన్నడూ ఊహించనిది. కలలో కూడా అనుకోనిదీ, ఆశించనిదీ.

నా కళ్లని నేనే నమ్మలేక పోయాను. నలభయ్యయిదు నిండియి కదా చత్వార చిహ్నాలు. ఆపైన రాత్రి రైలులో నిద్రలేక కళ్లు మంటలూ మసకలూ.... పైగా ఆదృశ్యం అద్భుతమయినది అనూహ్యమయినది ఒక పట్టాన నమ్మ శక్యం కానిదీ.

'వెనుకటి గుణమేల మాను....'

'పుట్టుకతో ఒచ్చిన బుద్ధి పుడకలతో కాని పోదు -' అనుభవజ్ఞులయిన పూర్వులు చెప్పిన వాటిని కూడా అబద్ధాలు చేయగలవారున్నారన్న మాట యీ కాలంలో! అందుకు.... అదుగో.... అతనే తార్కాణం. ఈ దృశ్యమే ప్రత్యక్ష సాక్ష్యం.

అతనంటే - చలపతి. మా అపార్ట్‌మెంటు కెదురుగా... ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుండే యిల్లు. చిన్న..... బీద యిల్లు. పాపం.... ఆ యిల్లంత కంటె యింకోలా ఎలా ఉండగలదూ? యజమాని చాలా కాలం కిందటి కాలం చేశాడు... యిల్లాలికో సుపుత్రుణ్ని ఒదిలి. నిజంగా... చలపతి.... సుపుత్రా కొంప పీకరా రకమే. ఆ తల్లి అతనితో నానా బాధలూ పడుతూండేది. ఒట్టి అప్రయోజకుడూ, సోమరి పోతూ. ఎప్పుడేనా ఎలక్షన్ల సమయంలో పార్టీకి ప్రచారం చేసో.... మరోటి చేసో నాలుగు రూకలు తెస్తే తెచ్చినట్లూ లేకపోతే తేనట్లూ. ఇంటి మీదకి గొడవలు తేవడంలో మాత్రం దిట్ట. అతగాడితో ఎలా వేగిందో... ఆయింటి నెలా నెట్టుకొచ్చిందో ఆ తల్లికీ దేముడికీ తెలియాలి. నాలుగిళ్లలోనూ నాలుగు రకాల పనులూ చేసి అష్టకష్టాలూ పడి ఆ అమ్మ తెస్తే - మనవాడు జల్సాలూ దర్జాలూ వెలిగించేవాడు. అంతా మాకళ్లముందే కదా? మాకు ఆవిడ మీద జాలీ, చలపతి మీద ఒళ్లు మంటగానూ ఉండేది. పని చూపించినా అది తన హోదాకి తగదని చెయ్యనేశాడు చలపతి. పరాన్న జీవిగా బతికడానికి కలవాటు పడిపోయాక ఏవరు మాత్రం



వాళ్లొంచి కష్టపడడానికి ఇష్టపడతారూ? అమ్మ కష్టపడుతూంటే పోతులా అతను తిని తిరుగుతూండడం - మాకతని మీద అసహ్యమూ ఆగ్రహమూ కలగజేసేది. ఒకరిద్దరం - "తల్లికి నువ్వు సేవ చేయాలి కాని ఆ వృద్ధురాలి చేత సేవలు చేయించుకోడం నీకెంత మాత్రమూ తగదుగాక తగదు. ఆవిడ పడిన కష్టాలూ పడుతున్న శ్రమా చాలు. నువ్వు ఏదో పని చేసి సంపాదిస్తూ మగాడివీ, కొడుకువీ అనిపించుకో." అని హితవు చెప్పబోయాం. కాని.... అలాటి పని - బురదలో ధొర్లుతున్న పంది మీదకి రాయివిసిరి దాని బురదను మనకంటించుకోడమే అని తేలి - బుద్ధి ఒచ్చింది. వాడు జన్మలో బాగుపడేదీ లేదు, ఆవిడకి బతికుండగా కష్టాలు తీరేదీ లేదని నిరాశ చేసేసుకున్నాం. అప్పుడే నాకు బదిలీ కావడమూ వీధినీ ఊరినీ విడచి దూరంగా పోవడమూ జరిగింది. ఇల్లాలికీ నాకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో అధికంగా ఆర్థిక విషయాలూ కొంచెం హార్దిక విషయాలూ తప్ప - ఊరి వారి గురించిన వూసులకి తావు లేకపోయింది.

ఇప్పుడు - ఈ దృశ్యం!

చలపతి - తన తల్లికి చేయూత నిచ్చినడిపిస్తూ.....

ఆమెకేకాలో విరిగి వుంటుంది. మందులతో పాటు - ఫిజియో తెరపీ కూడా సలహా యిచ్చి వుంటారు. ప్రభాత సమయంలో నడక వ్యాయామం అన్ని విధాలా మంచిదే. అందుకే ఆ కొడుకు... ఆ తల్లిని... అలా నడిపించుకుంటూ వెళ్తున్నాడన్నమాట. కొరగాని కొడుకు... కొరివి... అనుకున్న వాడు తల్లినంత జాగ్రత్తగా తీసుకు వెళ్తూంటే వాళ్ల గతం తెలిసిన నా బోటి వాళ్లకు ఆనందం కలగదూ? అమృతం తాగినట్లుండదూ?

ఎప్పుడు మారిపోయాడు చలపతి? ఎందుకు మారి పోయాడు? వాళ్లు నన్ను గమనించలేదు. నన్ను దాటిపోయారు.... సరిగ్గా మలుపు దగ్గర. వాళ్ల ధ్యాసలో వాళ్లుండి వుంటారు. నన్ను చూసి.... గుర్తిస్తే... ఆ తల్లి పలకరించకుండా ఉండదు. తరువాత నేనే పలకరిస్తాను. కష్టాలు గట్టెక్కినందుకావిడనీ, యిప్పటికయినా బుద్ధి తెచ్చుకుని - మనిషీ, కొడుకూ ఐనందుకతన్నీ అభినందించడానికి నేనే వెళ్తాను వాళ్లింటికి.

ఇంతకీ - చలపతిని మార్చిన సంఘటనేమిటో? ఎంత బలవత్తరమయిన సంఘటన జరగకపోతే అలాటి దుర్జనుడు సజ్జనుడౌతాడూ? తల్లి అన్న గౌరవమైనాలేకుండా... ఆమెను కాతరు చేయకుండా.... తిట్టడం... యీసడించుకోడం. ఆవిడ బయటకు చెప్పుకునేది కాదేమో దొంగల తల్లికి లాగే దుర్మార్గుడి తల్లికీ బహిరంగంగా దుఃఖించడానికి భయమని... వీడామెమీద చెయ్యి చేసుకోడానికి కూడా వెరిచే రకం కాదప్పుడు. అలాటి చలపతి.... ఇప్పుడు.... మంచి చలపతి.

కార్య కారణ సంబంధం, స్పందన ప్రతి స్పందనలు - అంటూ మనం ఎన్నో సిద్ధాంతాల జాలాలలో చిక్కుకుపోయి సహజంగా ఆలోచించడానికి దూరమై పోతాం కాని - మనిషిలో పెను మార్పు రావడానికి ఎంత చిన్న ఘటన అయినా చాలు. ఒక్కొకప్పుడు అలాటి కారణమేమీ లేకుండా కూడా మనుషులు మారిపోతారు.

ఆలోచనలతోనే యిల్లు చేరుకున్నాను. ఆనందంతో పాటు ఆశ్చర్యం కూడా అమితంగానే ప్రకటించింది ధర్మపత్ని." అదేమిటీ? ముందు చెప్పకుండా వొచ్చారూ! తెలిస్తే స్టేషన్‌కి వొచ్చే వాళ్లంగా..."

"హఠాత్ప్రయాణం. బయలుదేరే వరకూ నాకూ తెలియదు." అనేసి బాత్‌రూమ్‌లో దూరి కాల కృత్యాలు తీర్చుకుని వచ్చేసరికి కాఫీతో సిద్ధంగా ఉందావిడ. పిల్లలింకా నిద్ర లేవ లేదు. కుశల ప్రశ్నలూ విశేషాలూ అయ్యాక - యధాలాపంగా అన్నాను - "శాంతమ్మగారి కష్టాలు గట్టెక్కినట్లున్నాయి భగవంతుడి దయ వల్ల చలపతి మారడం నిజంగా ప్రపంచపు ఎనిమిదోవింతే...."

'ఆవిడ కష్టాలెక్కడ గట్టెక్కాయి? మరిన్ని తోడయ్యాయి. ఎలకతోలు తెచ్చి ఎన్నాళ్లు ఉతికినా నలుపు నలుపే కాని తెలుపు ఔనా? అన్నట్లు చలపతి మారతాడా? ఈ జన్మలో వాడికి బుద్ధి రాదు." ఆవిడ కంఠం నిండా వాడిపట్ల కసే.... కోపమే.

"తల్లిని ఎంత జాగ్రత్తగా... శ్రద్ధగా పట్టుకుని నడకకు తీసుకెళ్తున్నాడో చూశానుగా స్టేషన్ నుంచి వస్తూ. ఔనూ... పాపం, ఆవిడకేమయిందీ?" అడిగాను.

శ్రీమతి ఒక్కసారి నావేపు చూసింది. "అయింది - ఆవిడకి కాదు. ఆ త్రాష్టుడికే. ఐదారు నెలల కిందట ఏదో వెధవ పని చేస్తూ కాలు విరగ్గొట్టుకున్నాడు. మందులు తరవాత నడక అవసరమన్నాడు డాక్టరు. అందుకని శాంతమ్మ గారు ఉదయమూ సాయంత్రమూ కొడుక్కి ఊత యిస్తూ నడిపించుకెళ్తూంది. ఉన్న పనులు చాలవన్నట్లు ఆవిడ ప్రాణం మీదకిదొక యాతన."

తెల్ల బోయాను. అంటే... ఊత యిస్తున్నది కొడుకు తల్లికి కాదు! తల్లే కొడుకుని పట్టుకుని జాగ్రత్తగా నడిపిస్తూంది! పొరపాటుగా అర్థం చేసుకున్నానన్న మాట. దృష్టి సక్రమంగా సాగక పోడం వయసులో ఉన్న కొడుకు వృద్ధురాలయిన తల్లిని నడిపించడమే సహజంగా జరగడం... ఆ అలవాటు కొద్దీ..... ఆ దృశ్యాన్ని నేనపార్థం చేసుకున్నానన్న మాట. సహజంగా ఆలోచించడమూ భావించడమూ నన్ను సత్యాన్ని గమనించలేకుండా చేశాయన్న మాట!

జీవితం చిత్రమయినది కావొచ్చు కానీ -

మరీ యింత విచిత్ర క్రౌర్యమా! క్రూర వైచిత్ర్యమా!

❁

